


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL  ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి  బుధవారం 21-02-2024  సంపుటి : 06  సంచిక : 163  పేజీలు : 8  వెల : రూ 3-00

# వైయస్ఆర్ కళ్యాణమస్తు షాదీ తోఫా నిధులు విడుదల చేసిన సీఎం జగన్

**2023 అక్టోబర్, డిసెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు రూ.78.53 కోట్లు సాయం**



తాడేపల్లి ఫిబ్రవరి 20 )మహిళా సాధికారతకు పెద్దపీఠ వేస్తూ పదో తరగతి అర్హతగా తీసుకున్నాము తద్వారా భవిష్యత్ తరాలు కూడా చదువుల బాటపడతారు అంటున్నరు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద కుటుంబాలు అప్పుల పాలు కావొద్దని అదనంగా వాళ్ల పిల్లల చదువును ప్రోత్సహించే క్రమంలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా సాయాన్ని అందిస్తున్నట్లు సీఎం జగన్ ఉద్ఘాటించారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ కల్యాణమస్తు వైఎస్సార్ షాదీ తోఫా ఐదో విడత నిధుల్ని బటన్ నొక్కి లబ్ధిదారుల తల్లుల ఖాతాల్లో రూ. 78.53 కోట్లు నిధులను సీఎం జమ చేశారు. ఈ సందర్భాంగా సీఎం మాట్లాడుతూ దాదాపు 10,132 మంది జంటలకు పిల్లలకు ఈరోజు మంచి జరిగించే కార్యక్రమం జరుగుతోంది. వైయస్సార్ కల్యాణమస్తు వైయస్సార్ షాదీ తోఫా కార్యక్రమం ప్రతి పేదవాడికీ పిల్లలను చదివించే విషయంలో ఒక అడుగు ఆ చదువులను ప్రోత్సహిస్తూ కచ్చితంగా పదో తరగతి సర్టిఫికెట్ ఇద్దరికీ ఉండాలని పెట్టాము. దీని వల్ల కచ్చితంగా ఈ స్కీమ్‌లో ఎలిజబులిటీ రావాలంటే కచ్చితంగా చదివించే కార్యక్రమానికి మరింత ప్రోత్సాహం ఇచ్చేలా ఉపయోగపడుతుంది. 18 సంవత్సరాలు వధువుకు, 21 సంవత్సరాలు వరుడికి ఉండాలన్న నిబంధన ఉండటం వల్ల పదో తరగతి ముందే 15 ఏళ్లు, 16 సంవత్సరాలకే అయిపోయినా 18 సంవత్సరాల ముందే పెళ్లి జరిగితే ఈ స్కీమ్ కు అనర్హులు కాబట్టి ఇంటర్ మీడియట్‌కు పంపితే అమ్మ ఒడి అనే పథకం ప్రభుత్వం ఇస్తుంది. కాబట్టి ప్రతి సంవత్సరం తల్లికి అమ్మ ఒడి ద్వారా మంచి జరుగుతుంది. కచ్చితంగా ఆ ఇంటర్మీడియట్ చదివించే కార్యక్రమం దిశగా అడుగులు వేస్తారు. ఇంటర్ అయిపోయిన తర్వాత పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్ ఇచ్చే విద్యాదీవెన ఉంది. అదేమాదిరిగా వసతి దీవెన కూడా బోర్డింగ్ లాడ్జింగ్ ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ. 20 వేల దాకా విద్యా సంవత్సరంలో ప్రతి ఏప్రిల్‌లో ఇస్తున్నాము. ఈ రెండు స్కీములు ఎలాగూ ఉన్నాయి కాబట్టి చదువులను ప్రోత్సహిస్తూ ప్రతి పాపా ప్రతి పిల్లాడూ గ్రాడ్యుయేట్స్ అయ్యేలా అడుగులు వేయించగలుగుతున్నాము. కచ్చితంగా తల్లి చదివి ఉంటే వచ్చే జనరేషన్ లో పిల్లలు కూడా చదువుల బాట పడతారు. మన కుటుంబాల భవిష్యత్ మారాలన్నా, మన తలరాతలు మారాలన్నా మంచి ఉద్యోగాలతో (మిగతా 2లో )

## సీఎం జగన్ ఆధ్వర్యంలో వైయస్సార్‌సీపీలో చేరిన ఆళ్ల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి ఫిబ్రవరి 20 మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తిరిగి వైఎస్సార్‌సీపీ గూటికి చేరారు. మంగళవారం మధ్యాహ్నం పార్టీ అధినేత సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. సీఎం జగన్ కండువా కప్పి ఆర్కేను పార్టీలోకి ఆహ్వానించారు. అనివార్య కారాణాలతో రెండు నెలలు పార్టీకి దూరంగా ఉన్నానని వై నాట్ 175 క్లీన్ స్వీప్ 25 దిశగా అడుగులు వేస్తానని పార్టీ నిర్ణయం మేరకు మంగళగిరిలో ఎవరిని నిలబెట్టిన వారి గెలుపుకు పని చేస్తానని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ కి రెడ్డి హామీ ఇచ్చారు.

## విజయ సంకల్ప యాత్ర ప్రారంభించిన కిషన్‌రెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 20 : మక్తల్‌లో కృష్ణా నది వద్ద కృష్ణమ్మ విగ్రహానికి పూజలు చేసి బీజేపీ విజయ సంకల్ప యాత్రను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు డీకే అరుణ, ఏపీ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం నారాయణపేటకు బయలుదేరే ముందు కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో సాక్షి టీవీతో మాట్లాడారు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్సిటీకి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. పదేళ్ళలో కేంద్రం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యాత్రల్లో ప్రజలకు వివరిస్తామని చెప్పారు.'గతంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు. కాంగ్రెస్ చేయబోయేది ఏమీ లేదు. బీజేపీపై ప్రజలకు విశ్వాసం ఉంది. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి మెజార్టీ ఎంపీ సీట్లు గెలుస్తాం. కంటి వైద్యం కోసమో కాంగ్రెస్ అధిష్టానాన్ని కలవడం కోసమో కేసీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు ఉంది. బీఆర్ఎస్‌తో మాకు పొత్తు ప్రసక్తే లేదు' అని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఒక్క వరంగల్ తప్ప రాష్ట్రంలోని 17 ఎంపీ నియోజకవర్గాల్లో బీజేపీ విజయసంకల్ప యాత్రలు క్లస్టర్ల వారిగా ప్రారంభమయ్యాయి.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ సీఎం రేవంత్ భేటీ

న్యూఢిల్లీ : ఫిబ్రవరి 20( : దేశ రాజధాని ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి, రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా గుర్తింపు సహా పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలోని 15 రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరా బాద్ ? శ్రీశైలం ఫోర్ లైన్ ఎలివేటెడ్ కారిడార్, హైదరాబాద్ ? కల్వకుర్తి రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేయడం, రీజినల్ రింగ్ ం ో డ ్ ు (ఖీఖీఖీ)దక్షిణ భాగం అభివృద్ధి, హైదరాబాద్ ? విజయవాడ జా తీ య ు రహదారిని ఆరు వరుసలుగా



విస్తరించడంపై గడ్కరీతో రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చించారు

## బీజేపీ 370 సీట్లు గెలువడంలో పాత్రులు కండి..

**జమ్ముకశ్మీర్ ప్రజలకు ప్రధాని మోదీ సూచన**



ఢిల్లీ: ఎన్నికల షెడ్యూల్ ఇంకా రాకముందే ప్రధాని నరేంద్రమోదీ జోరుగా లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం జమ్ముకశ్మీర్‌లోని జమ్ము నగరంలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 ని రద్దు చేసినందుకుగాను.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 370 సీట్లు గెలువడంలో ఇక్కడి ప్రజలు తమవంతు పాత్ర పోషించాలని ప్రధాని కోరారు. సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ.. 'జమ్ముకశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధాన అడ్డంకిగా ఉండేది. అందుకే బీజేపీ ప్రభుత్వం దాన్ని రద్దుచేసింది. దాంతో ఇప్పుడు జమ్ముకశ్మీర్ అన్నివిధాలుగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 370 సీట్లు,ఎన్డీఏ కూటమి 400 సీట్లు గెలిచేందుకు సాయపడండి' అని కశ్మీరీలను అభ్యర్థించారు.

## కనీస మద్దతు ధరపై స్వామినాథన్‌ను అవమానించేలా కేంద్రం తీరు : రాహుల్ గాంధీ

రైతుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వ తీరును కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మంగళవారం ఎండగట్టారు. ఎంఎస్‌పీ (కనీస మద్దతు ధర)పై గందరగోళాన్ని వ్యాప్తి చేస్తున్న వారు హరిత విప్లవ పితామహుడు, భారత్ రత్న డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌ను అవమానిస్తున్నారని అన్నారు. ఐదేండ్ల పాటు ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకు పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తిని సేకరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రతిపాదన రైతుల ప్రయోజనాలను కాపాడేలా లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా రైతులు బుధవారం తిరిగి ఛలో ఢిల్లీ ప్రదర్శనను పునరుద్ధరించనున్నారు. కేంద్రం, రైతుల మధ్య చర్చల నేపథ్యంలో ఈ ప్రదర్శనను సోమవారం తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంఎస్‌పీ హామీ ద్వారా వ్యవసాయంలో పెట్టుబడులు పెరుగుతాయని, గ్రామీణ భారతంలో డిమాండ్ పెరుగుతుందని, రైతులు సైతం విభిన్న పంటలను సాగు చేసేలా అన్నదాతల్లో భరోసా కలుగుతుందని రాహుల్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రూ. 14 లక్షల కోట్ల బ్యాంకు రుణాల మాఫీ, రూ. 1.8 లక్షల కోట్ల కార్పొరేట్ ట్యాక్స్ మినహాయింపు ఇచ్చిన దేశంలో రైతుల కోసం చిన్నపాటి ఖర్చుకు కూడా ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు.

## వైఎస్సార్ షాదీ తోఫా 479 మంది జంటలకు 4.06 కోట్లు జమ

**జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 20-జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద ఐదవ విడతలో అర్హులైన 479 మంది లబ్ధిదారులకు 4,06,35,000 రూపాయలు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె .శ్రీనివాసులు మాట్లాడుతూ . ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 2669 మంది లబ్ధిదారులకు 22,31,70,000 రూపాయలు జమ చేశామన్నారు. అక్టోబర్ నుండి డిసెంబర్ 2023 త్రైమాసికంలో నూతనంగా పెళ్లి చేసుకున్న ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 71 మంది జంటలకు, బనగానపల్లిలో 92 మందికి, నందికొట్కూర్ లో 80 మందికి, డోన్ లో 81మందికి, నంద్యాలలో 11 మందికి, పాణ్యంలో 25 మందికి, శ్రీశైలంలో 59 మంది వెరసి మొత్తం 479 మంది లబ్ధిదారులకు 4,06,35,000 రూపాయలు పెళ్లికూతుర్ల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు హబీబుల్లా మాట్లాడుతూ పేద తల్లితండ్రులు తమ పిల్లలను గౌరవ ప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ,



దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు "వైఎస్అర్ కల్యాణమస్తుకు" ద్వారా, మైనారిటీ వర్గాల ఆడ పిల్లలకు "వైఎస్ఆర్ షాదీ తొఫా" ద్వారా ఆర్థిక సాయం అందిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, నందికొట్కూరు ఎమ్మెల్యే, మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు, ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్, రాష్ట్ర హస్త కళ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ డిడి, బీసీ కార్పొరేషన్ అధికారి తదితరులు లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

# సంపాదకీయం


బుధవారం 21-02-2024

## కామన్ సివిల్ కోడ్ దిశగా అడుగులు

ఏదిఏమైనా ఉమ్మడి పౌరస్మృతి అనే దానిని మన దేశంలో అమలు చేయాలి అనేది బిజెపి చిరకాల వాంఛ. దానిని సాకరమయ్యే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. బిజెపి ఎంతో కాలంగా కలలు కంటున్న ముఖ్యమైన లక్ష్యాలను గత పదేళ్ళలో చాలా వరకు నెరవేర్చుకోగలిగింది. ముఖ్యంగా ఇటీవల అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తికావడంతో బిజెపి మంచి జోరుమీద ఉంది. ఇప్పటికే కశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి ఘన విజయం సాధించింది. ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతిని ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ ఉమ్మడి పౌరస్మృతిని ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ చరిత్రను సృష్టించింది. ఈ చట్టం ద్వారా స్త్రీ, పురుష భేదం లేకుండా అందరూ సమానులేనని రుజువు చేయడమే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం అని ప్రకటించింది. మానవ జీవన ప్రయాణంలో కుటుంబ జీవితం ఒక ప్రధాన ఘట్టం. దానిలో వివాహం, విడాకులు, దత్తత మొదలైన పౌరజీవితాన్ని ప్రభావితం చేసే వ్యవహారాలలో ఈ ఉమ్మడి పౌరస్మృతి అనే చట్టం కీలకం కానున్నది. ఇప్పటికే ఈ తరహా చట్టాన్ని అమలు చేసేందుకు అసోం, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రత్యేక ఆసక్తిని చూపిస్తున్నాయి. ఇవి అన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలే కావడంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా బిజెపి ఆధీనం లో ఉంది కనుక దీనిని అమలు చేయడంలో పెద్దగా ఆటంకాలు అంటూ ఏమీ ఎదురుకావు. ఈ చట్టం ప్రకారం సహజీవనం సాగిస్తున్న జంటలుకూడా వెంటనే తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అనే నిబంధనను ఈచట్టంలో చేర్చారు. ఒకవేళ ఎవరైనా అలా చేయించుకోకపోతే వారు చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు. మూడు నెలలపాటు సహజీవనం చేసిన జంట తమ డిక్లరేషన్ తప్పక ఇవ్వాల్సిందే. లేకపోతే వారికి మూడు నెలలు జైలు శిక్షపడుతుంది. ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లులో గిరిజనులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ సహజీవనం చేసుకున్న వారికి పుట్టిన పిల్లలకు, వారి సంతనానికి సమాన హక్కులు ఉంటాయి. ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ లభిస్తుంది. ఇంతకు ముందు 'గోవా' ప్రాంతం పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పుడు ఇలాంటి చట్టం అమలు లో ఉండేది. ఈ చట్టం అమలైతే బాల్యవివాహాలు రద్దు అవుతాయి. ఇప్పటికే అరేబియా, ఇండోనేషియా, జర్మనీ, జపాన్, మొదలైన దేశాల్లో కూడా ఇలాంటి చట్టం అమలులో ఉంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తి భద్రత లభిస్తుంది. ముఖ్యంగా సహజీవనం పేరిట జరిగే మోసాలకు పరిష్కారం లభిస్తుంది. పాశ్చాత్య దేశాల ప్రభావంతో వివాహం కాకుండానే కొంతకాలం ఇష్టపూర్వకంగా సహజీవనం చేయడం కలతలు, విభేధాలు రాగానే వెంటనే విడిపోయి, ఎవరికి వారు స్వతంత్రంగా బతకటం మామూలైపోయింది. ఈ నేపథ్యంలో ఎక్కువగా నలిగిపోతున్నది మహిళలు వారికి కలిగిన సంతానం. సమాజపరంగా అనేక అవమానాలను వారు ఎదుర్కొంటున్నారు. ఈ కష్టకాలంలో వారికి ఏ విధమైన చట్టపరమైన రక్షణ గానీ, తమ కుటుంబ బంధుమిత్రుల నుండి ఆదరణగానీ వారికి దొరకటం లేదు. ఇలాంటి సమస్యలతో సతమతమయ్యే మహిళలకు ఈ చట్టం రక్షణ కవచంలా పని చేస్తుంది. అలాగే ముస్లిం సమాజంలో ఉన్న మహిళలు 'త్రిపుల్ తలాక్'తో అనేక వివక్షలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల 'త్రిపుల్ తలాక్' చట్టం రద్దు చేయటం ద్వారా మహిళల పట్ల వివక్ష లేకుండాచేశారు. ముస్లిం సంప్రదాయంలో ఇది భాగమంటూ చాలా కాలం దీనిని ఇస్లాం మతపెద్దలు కొందరు, లౌకికవాదుల పేరిట కొందరు చాలా కాలం అడ్డుకున్నారు. అయితే, ఇది పూర్తిగా మతపరమైన సమస్య మాత్రమే కాదు మొత్తంగా ముస్లిం మహిళల అందరి సామాజిక సమస్య. ఇంతకాలం ఈ 'త్రిపుల్ తలాక్' అనేది పురుషులకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండేది. ఎలాంటి లింగ వివక్షత ఉండరాదు అని ఇప్పటికే అనేక మహిళా సంక్షేమ సంఘాలు దశాబ్దాలుగా దేశవిదేశాలలో పోరాటాలు చేశారు. అందుకే ముస్లిం మహిళలకు రక్షణ కల్పంచే ఉద్దేశంతోనే 'త్రిపుల్ తలాక్'ను రద్దు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో స్పష్టం చేశారు. 'ఉమ్మడి పౌర స్మృతి' ని చాలా కాలం అనేక మంది అనేక కారణాలతో ఆచరణ సాధ్యం కాకుండా అడ్డుకున్నారు. ఇప్పటికీ కొంతమంది అడ్డుకుంటున్నారు కూడా. దీని వల్ల మహిళలు నష్టపోతున్నారు. సమాన అవకాశాలూ, హక్కులను కోల్పోతున్నారు. మహిళలకు ఉద్యోగాల్లో, విశ్వవిద్యాలయాలో, విద్యా సంస్థల్లో ఇప్పటికే సమాన అవకాశాలు లభిస్తున్నాయి. వీటిని ఇంకా విస్తృత పరిచేందుకు 'ఉమ్మడి పౌరస్మృతి' ఎంతో ఉపయోగపడుతుంది. ఉత్తరాఖండ్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజలకు వాగ్దానం చేసింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి 'పుష్కర్ సింగ్ దామి' ఈ బిల్లు అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి రంజనా పి. దేశాయ్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ రెండేళ్ళు పాటు కసరత్తు చేసింది. సంబంధిత వర్గాలతో అనేక సార్లు చర్చల తర్వాత ఆ కమిటీ తన సిఫారసులను ప్రభుత్వానికి అందజేసింది. ఈ సిఫారసుల్లో కుల,ి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అందుకు తగినట్లుగానే 'ఇండియా' కూటమి కూడా బలహీనపడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. ప్రజా సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు.

## పంటి చికిత్సకు వెళ్తే ప్రాణాలే పోయాయి.. ఆలస్యంగా వెలుగులోకి డెంటల్ ఆస్పత్రి నిర్వాకం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 20: పంటి చికిత్స కోసం డెంటల్ ఆసుపత్రికి వెళ్లిన యువకుడి ప్రాణాలు హరించాడు ఆ డాక్టర్. నిశ్చితార్థం జరిగిన మరుసటి రోజే యువకుడు చనిపోవడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మరణించాడని మృతుడి తండ్రి ఆరోపించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడలోని సరస్వతినగర్‌కు చెందిన వింజం లక్ష్మీనారాయణ (28) తన కుటుంబంతో కలిసి హైదర్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 15న లక్ష్మీనారాయణకు నిశ్చితార్థం జరిగింది. మార్చి 13న పెళ్లికి ముహూర్తం నిర్ణయించారు. మార్చి 13న పెళ్లి నిర్ణయించారు. ఈ క్రమంలో లక్ష్మీనారాయణకు పంటినొప్పి ఉండటంతోపాటు కింది వరుస పళ్లను సరిచేసుకోవాలని భావించాడు. ఇందుకోసం ఆన్‌లైన్ డెంటల్ ఆస్పత్రి కోసం సెర్చ్ చేశాడు. అలా జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 37లోని ఎఫ్‌ఎంఎస్ డెంటల్ ఆస్పత్రి గురించి తెలుసుకున్నాడు. నిశ్చితార్థం జరిగిన మరుసటి రోజున



అంటే ఫిబ్రవరి 16న మధ్యాహ్నం 1.30 ప్రాంతంలో ఇంటి నుంచి బయలుదేరిన లక్ష్మీనారాయణ ఎఫ్‌ఎంఎస్ డెంటల్ క్లినిక్‌కు చేరుకున్నాడు. తొలుత అక్కడ రూట్ కెనాల్ చికిత్స చేయించుకున్నాడు. తర్వాత కింది వరుసలో దంతాలు వంకరగా ఉన్నాయని, వాటిని సరిచేయాలని లక్ష్మీనారాయణ కోరాడు. అందుకు లేజర్ ట్రీట్‌మెంట్ చేయాల్పి ఉంటుందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు. దీంతో చికిత్సకు అంగీకరించాడు. చికిత్స అనంతరం లక్ష్మీనారాయణ ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యాడు. తీవ్రమైన పంటి నొప్పితోపాటు వాంతులు అయ్యాయి. అనంతరం ఫిట్స్ వచ్చి స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రి వర్గాలు హుటాహుటిన అపోలో ఆస్పత్రికి లక్ష్మీనారాయణను అంబులెన్స్‌లో తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు. డెంటల్ చికిత్స కోసం వెళ్లిన లక్ష్మీనారాయణ చీకటి పడినా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో ఆస్పత్రికి ఫోన్ చేయగా అపోలో దవాఖానలో ఉన్నట్టు తేలిపారు. అక్కడకు వెళ్లిచూడగా లక్ష్మీనారాయణ మృతదేహం అప్పగించారు. దీనిపై కనీసం తమకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచడంతోపాటు ఎఫ్‌ఎంఎస్ డెంటల్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లనే తమ కొడుకు మృతి చెందాడంటూ మృతుడి తండ్రి రాములు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మరోవైపు లక్ష్మీనారాయణ గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. హిస్టో పాథాలజీ నివేదిక వచ్చిన తర్వాత మృతికి గల కారణాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు.

## వచ్చే 4 రోజులు తెలంగాణ బస్సులు బిజీ బిజీ




తొందరపడి బస్టాండ్‌లవైపు పరుగులు తీయొద్దని తెలంగాణ ఆర్టీసీ కోరుతోంది. వచ్చే నాలుగు రోజులు ఎక్కువ బస్సులు మేడారం వెళ్తాయి కాబట్టి.. సాధారణ రూట్లలో బస్సులు తక్కువ ఉంటాయి. అలాగే కొన్ని రద్దవుతాయి. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ ఓ ప్రకటన విడుదల చేశారు."తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరకు తరలివచ్చే భక్తజన సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను టీఎస్ఆర్టీసీ నడుపుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులు ఇప్పటికే మేడారానికి వెళ్లాయి. ముఖ్యంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులను ఏర్పాటు చేసి.. అక్కడి నుంచి ఈ ప్రత్యేక బస్సులను మేడారానికి నడుపుతున్నాం."రెండేళ్లకోసారి జరిగే ఈ మహాజాతరలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఈ 6 వేల ప్రత్యేక బస్సులను టీఎస్ఆర్టీసీ నడపుతోంది. జాతరకు మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం చర్యలు తీసుకుంటోంది. భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్దమొత్తంలో బస్సులను మేడారం జాతరకు తిప్పుతున్నందున.. రెగ్యూలర్ సర్వీసులను తగ్గించడం జరిగింది. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. కావున జాతర సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని సాధారణ ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్నాను. జాతర పూర్తయ్యేవరకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణకే తలమానికమైన ఈ జాతరను విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. – వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు, మేనేజింగ్ డైరెక్టర్, టీఎస్ఆర్టీసీ.

## ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ జగజ్యోతి ఇంట్లో రూ. 65 లక్షల నగదు, 4 కిలోల బంగారం సీజ్



హైదరాబాద్ : రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారిణి సోమవారం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరంలోని మాసబ్‌ట్యాంక్ పరిధిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీర్‌గా పని చేస్తున్న కే జగజ్యోతి బిల్లుల మంజూరుకు కాంట్రాక్టర్ బొడుకం గంగన్న నుంచి రూ. 84 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో గంగన్న ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు.. ఆమె లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ క్రమంలో జగజ్యోతి ఇంట్లో ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. ఇంట్లో ఎక్కడ పడితే అక్కడ నగదు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ఇప్పటి వరకు మొత్తం రూ. 65 లక్షల నగదు, 4 కిలోల బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు తెలిపారు. జగజ్యోతి ఇంట్లో సోదాలు కొనసాగుతున్నాయి. జగజ్యోతిని కోర్టులో ప్రవేశపెట్టే కంటే ముందు ఆమెకు ఉస్మానియా ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరికాసేపట్లో కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కు తరలించనున్నారు.


## బీజేపీ 100 సీట్ల మార్క్ దాటదు : మల్లికార్జున్ ఖర్గే



హైదరాబాద్ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే 400 సీట్లకుపైగా గెలుచుకుంటుందని ప్రధాని నరేంద్ర మోదీ చెబుతుండటంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. సార్వత్రిక ఎన్నికల్లో కాషాయ పార్టీ ఓటమి ఖాయమని, ఆ పార్టీకి కనీసం 100 సీట్లు కూడా రావని అన్నారు. బీజేపీ 400 లోక్‌సభ సీట్లను గెలుస్తుందని తాను చెప్పినట్టు ప్రధాని మోదీ ప్రచారం చేస్తున్నారని, కానీ ఆ పార్టీ 100 సీట్లను కూడా దాటదని వాస్తవంగా తాను చెప్పానని ఖర్గే పేర్కొన్నారు. తాను పార్లమెంట్‌లో ఎప్పుడు మాట్లాడినా తన మైక్రోఫోన్‌ను స్విచాఫ్ చేస్తూ తన ప్రసంగానికి అధికార పార్టీ సభ్యులు అడ్డుతగులుతున్నారని ఆయన ఆరోపించారు. మోదీ నియంతలా మారారని, ఆయన మళ్లీ గెలిస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఉండదని, రాజ్యాంగం ఉనికే కనుమరుగవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక అంతకుముందు అమేథిలో జరిగిన రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్న ఖర్గే మోదీ సర్కార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రైతులు, కార్మికులు, దళితులు, బీసీలు, గిరిజనులకు మోదీ ఎలాంటి గ్యారంటీ ఇవ్వరని దేశంలోని ఇద్దరు ముగ్గురు సంపన్న పారిశ్రామికవేత్తలకే మోదీ గ్యారంటీ లభిస్తుందని ఎద్దేవా చేశారు. మోదీ స్నేహితుల రుణాలు దాదాపు రూ 13 లక్షల కోట్లు మాఫీ కాగా కేవలం రూ. 12,000 రూ. 13,000 రుణాలు చెల్లించలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఖర్గే అన్నారు. సంపన్నులపై విధించే పన్నులు తగ్గిస్తూ పేదలపై పన్ను రేట్లను పెంచుతున్నారని ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆరు ట్రంకు పెట్టెలు తెచ్చుకోండి.. జయలలిత బంగారం తీసుకెళ్లండి.. తమిళ ప్రభుత్వానికి కోర్టు ఆదేశం

కర్ణాటకలోని బెంగళూరు కోర్టు కీలక తీర్పు వెలువరించింది. తమిళనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత కు సంబంధించిన బంగారు ఆభరణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆభరణాల అప్పగింతకు మార్చి 6, 7 తేదీలను ఖరారు చేసింది. ఆ రెండు రోజుల్లో ఆభరణాలను తీసుకెళ్లేందుకు ఆరు ట్రంకు పెట్టెలతో రావాలని తమిళనాడు ప్రభుత్వాన్ని బెంగళూరులోని ప్రత్యేక కోర్టు ఆదేశించింది. మొత్తం 27 కేజీల బంగారు, వజ్రా భరణాలతో పాటు, 700 కేజీలకుపైనే వెండిని ప్రభుత్వానికి అప్పగించనుంది. బంగారు ఆభరణాలు తీసుకోవడానికి ఒక అధికారిని నియమించినట్లు న్యాయస్థానం తెలిపింది. తమిళనాడు హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజీపీ ఆ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించింది. కోర్టు నుంచి ఆభరణాలను స్వాధీనం చేసుకునే సమయంలో ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్, ఆరు పెద్ద ట్రంకు పెట్టెలు, అవసరమై భద్రత సిబ్బందితో రావాలని ఆదేశించింది. నగలను తమిళనాడు రాష్ట్రానికి అప్పగించేందుకు ఆ రెండు రోజుల్లో స్థానిక పోలీసులతో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది. అదేవిధంగా.. ఈ కేసులో తమిళనాడు ప్రభుత్వం.. కర్ణాటకకు లిటిగేషన్ ఫీజుగా రూ.5 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అటు రాజకీయాల్లోనూ, ఇటు సినిమాల్లో తనదైన ముద్ర వేసింది. తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఈమెకు లెక్కకు మించి ఆస్తులున్నాయనే విషయం అందరికీ తెలిసిందే. రాష్ట్ర సీఎంగా ఉన్న సమయంలో అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయ నివాసం నుంచి అధికారులు పలు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత అక్రమ కేసులో జయ దోషిగా తేలడంతో 2014లో బెంగళూరు కోర్టు నాలుగేళ్లు జైలు శిక్ష, రూ.100 కోట్లు జరిమానా విధించింది. అలాగే స్వాధీనం చేసుకున్న



వస్తువులను ఆర్బీఐ, ఎస్బీఐ లేదా బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని స్పష్టం చేసింది. అయితే ఇంతలోనే జయలలిత మరణించారు. ఈ క్రమంలోనే దీనిపై మరోసారి విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు ఆ ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి బదిలీ చేయాలని నిర్ణయించింది. జయలలిత చరాస్తులు, స్థిరాస్తులను వేలం వేయడమే ప్రత్యేక కోర్టు ప్రస్తుత విచారణలో ఉంది. ఆభరణాలను వేలం వేసిన తర్వాత కోర్టు ఆమె స్థిరాస్తులను వేలానికి తీసుకురానుంది. అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయ నివాసం నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలతోపాటు పలు వస్తువులన్నీ కర్ణాటక ప్రభుత్వం ఆధీనంలోనే ఉన్నాయి. అందులో 7 కిలోల బంగారు, వజ్రా భరణాలు, 700 కిలోల వెండి వస్తువులు ఉన్నాయి. వీటితోపాటు ఖరీదైన చెప్పులు, పట్టుచీరలు, వీడియో క్యాసెట్లు, లాకర్లతోపాటు పలు వస్తువులు కూడా ఉన్నాయి. అదేవిధంగా అమ్మకు సంబంధించిన రూ,1.93 లక్షల నగదు కూడా ఉంది. వీటన్నింటినీ తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని కర్ణాటకలోని బెంగళూరు కోర్టు తాజాగా నిర్ణయించింది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

ఒంగోలు,ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న కారు,ఆటో ఢీ కొన్నాయి, దాంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. అందులో ఇద్దరు ఆటోలో సజీవ దహనం అయ్యారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ, ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని మెరుగైన వైద్యం కోసం మార్కాపురం తరలించారు. మృతులు బెస్తవారి పేట మండలం బార్లకుంటకు చెందిన వెంకటేశ్వర్లు,చిన్న వెంకటేశ్వర్లు, శ్రీరాములుగా గుర్తించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. .

## చంద్రబాబు మగాడైతే....బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సీట్లు ఇవ్వాలి

గుడివాడ,గుడివాడలో తనకు సిటు లేదంటూ జరుగుతున్న ప్రచారంపై ఎమ్మెల్యే కొడాలి నాని స్పందించారు. గుడివాడలో ఎవరు పోటీ చేయాలో సీఎం జగనే చెబుతారు.... రామోజీ ,రాధాకృష్ణ, బిఆర్ నాయుడు, పౌడర్ డబ్బా గాళ్ళు కాదు. సీఎం జగన్ మార్చే అభ్యర్థులు, తీసేసే వారి పేర్లనే గత ఏడు లిస్టుల్లో ప్రకటించారు.. ..రాష్ట్రంలో ఇంకా సీట్లు ప్రకటించని 105 సీట్లు ఉన్నాయి. వినేవాడు తెలుగు తమ్ముళ్లైతే... చెప్పేవాడు చంద్రబాబులా ఎల్లో మీడియా కథనాలు ప్రసారం చేస్తుంది. సీటు ఎవరికో అధిష్టానమో, మా పార్టీ నాయకులు చెబుతారు..... మధ్యలో ఉన్న పకోడీ గాళ్ళకేం సంబంధం. తెల్ల రేషన్ కార్డు ఉన్న వ్యక్తులకు సీఎం జగన్ సీట్లు ఇచ్చాడు. బ్రోకర్ పనులు, పైరవీలు చేస్తానో, డబ్బుందనో, ఎవరో చెప్పారని వైసీపీలో సీట్లివ్వరు .సీఎం జగన్ లా చంద్రబాబు మగాడైతే....బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సీట్లు ఇవ్వాలి. గన్నవరం నుండి వల్లభనేని వంశీనే పోటీ చేస్తాడు. కుట్రలు కుతంత్రాల్లో భాగంగానే నాకు,వంశీకు సీటు లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. టిడిపిలో అయితే వారి మీడియా ఛానల్సే అభ్యర్థుల లిస్టులు ప్రకటిస్తాయి. ఎవరో దురద ఉన్నవాడు రాత్రి ఫ్లెక్సీ కట్టి ఉదయానికి తీసేశాడు..... ఫ్లెక్సీలు ఎవడైనా కట్టవచ్చు.... అవి అర్థవంతంగా ఉండాలిగా. దమ్ముంటే నన్ను ఓడించడానికి చంద్రబాబును గుడివాడ అభ్యర్థిగా పెట్టాలి.... అదెలాగో చేతకాదు... ఎల్లో మీడియా అధినేతలందరూ అనుకుంటే నా సీటు పోతుందా. జీవితాంతం మాజీగా ఉండే చంద్రబాబు చీ నుండి ఛాలెంజ్ లు చేస్తున్నాడు. సీఎం జగన్ ప్రస్తుతమే, కాదు పర్మనెంట్ ముఖ్యమంత్రిగా ఉంటాడని అన్నారు.

## ఎమ్మెల్యే బెదిరింపు ఆడియో

కడప,ఎన్నికల ప్రచారంలో బెదిరింపులు పర్వానికి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెర లేపారు. మంగళవారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని మూడో వార్డులో అయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వార్డు కౌన్సిలర్ వెంకటలక్ష్మి, ఆమె భర్త రామాంజనేయరెడ్డి ప్రచారానికి రాకపోవడంతో నేరుగా వాళ్ళ ఇంటికి వెళ్లారు. భర్త ఇంట్లో లేని సమయంలో సొంత పార్టీ కౌన్సిలర్ కే బెదిరింపులకు గురి తీసారు. కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయకుండా నువ్వు నీ భర్త టిడిపిలో చేరితే మీ కథ చెబుతాను అంటూ వార్నింగ్ ఇచ్చారు. నేరుగా నేను ఇంటికి వచ్చి మీ అంతు చూస్తానని బెదిరించారని సమాచారం. గత కొంతకాలంగా కౌన్సిలర్ వెంకటలక్ష్మి ఆమె భర్త రామాంజనేయరెడ్డి ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్నారు.

# ఏపీలో మడత రాజకీయాలు

విజయవాడ, ఫిబ్రవరి 20 ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు.. అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్‌కు లైఫ్ అండ్ డెత్‌గా మారాయి. అదేసమయంలో ప్రధాన ప్రతిపక్షం టీడీపీకి నవ్ ఆర్ నెవర్ అన్నట్టు పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే.. నాయకులు ప్రజల్లోకి వస్తున్నారు. సభలు పెడుతున్నారు. విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగా కూడా దూషణలకు దిగుతున్నారు. ఇక, తాజాగా కీలక నేతల నోటి నుంచి సినిమా డైలాగులు కూడా వస్తున్నాయి. దీంతో రాజకీయాలు ఎటు పోతున్నాయనే వాదన వినిపిస్తోంది. తాజాగా గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్యమం త్రి( వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సినిమా డైలాగు పేల్చారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించుకునే బాధ్యత యువత, వలంటీర్లపైనే ఉందన్న ఆయన స్లీవ్స్ మడత పెట్టి పోరాటంలోకి దిగిండని వ్యాఖ్యానించారు. దీనిని వేదికపైనే చేసి చూపించారు. అయితే.. దీనికి కొనసాగింపుగా ప్రధాన ప్రతిపక్షం టీడీపీ నుంచి కౌంటర్ వచ్చింది. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మీరు చొక్కలు మడత పెడితే.. ప్రజలు మీ కుర్చీలు మడత పెట్టేందుకు రెడీగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇక, ఆయన కుమారుడు, మాజీ మంత్రి నారా లోకేష్ కూడా విజయనగరం జిల్లాలో నిర్వహించిన.. శంఖారావం సభలో ఇదే తరహా డైలాగులు పేల్చారు. "ముఖ్యమంత్రి జగన్.. చొక్కాలు మడత పెట్టాలని అంటున్నారు. మేం ఆయన కుర్చీని మడత పెట్టి ఇంటికి పంపిస్తాం" అని నారా లోకేష్ వ్యాఖ్యానించడమే కాదు.. వేదికపైనేఉన్న కుర్చీని మడత పెట్టి చూపించారు. ఇది ఆ పార్టీ నాయకుల్లో సంతోషం కలిగించింది. పార్టీ నాయకులు.. యువతలో ఉన్న ఆవేశాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసేందుకు సినిమా డైలాగులు చెప్పడం కొత్తకాదు. గతంలో అన్నగారు ఎన్టీఆర్ హయాం నుంచి కూడా.. సినిమా డైలాగులు రాజకీయ నేతల ప్రచారంలో ఉన్నాయి. కానీ, ఇవి ప్రత్యర్థి వర్గాల మధ్య వివాదాలు, విద్వేషాలు పెంచి పోషించేలా ఎప్పుడూ లేదు. "ఈ నేల నీది.. ఈ ఆత్మగౌరవం నీది.. ఢిల్లీ పెద్దల కాళ్ల ముందు దోసిలొగ్గుతావా!" అంటూ.. అప్పట్లో ఎన్టీఆర్ చెప్పిన డైలాగు.. వివాదం కాలేదు. ఆలోచన దిశగా ఓటర్లనుముందుకు నడిపించింది. ఫలితంగా 1983లో జరిగిన ఎన్నికల్లో ఏకపక్ష విజయం టీడీపీని వరించింది. కానీ, రాను రాను .. సినిమా డైలాగులు రెచ్చగొట్టేలా ఉంటున్నాయనే వాదన అందరికీ తెలిసిందే. ముఖ్యంగా.. గుంటూరు కారం సినిమాతో తెరమీదకి వచ్చిన 'మడత' డైలాగులు.. రాజకీయ పార్టీలు తమ వనరుగా మార్చుకున్నాయి. దీనివల్ల పార్టీల నాయకులు ఎలా ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఆయా పార్టీల యువత రెచ్చగొట్టుకుని.. విధ్వంసాలకు.. ఘర్షణలకు దిగితే.. ఎవరు బాధ్యులు? అనేది ప్రధాన ప్రశ్న. రాజకీయాల్లో సవాళ్లు , ప్రతిసవాళ్లు మామూలే అయినా.. అవి ఆరోగ్య కరంగా.. అందరూ హర్షించేలా వుండాలి. కానీ, ఇప్పుడు నేతల మధ్య సాగుతున్న మాటల యుద్ధాలు.. ఉద్రేకాన్ని మరింత రెచ్చగొట్టేలా ఉంటుండడం గమనార్హం. రాష్ట్రంలో యువత ఇప్పటికే చీలిపోయింది. ఆలోచనా శక్తిని ప్రేరేపించే రాజకీయాలు లేకపోవడం.. రెచ్చగొట్టే విధంగా నాయకులే వారిని ప్రేరేపిస్తుండడంతో అనేక ప్రాంతాల్లో ప్రత్యర్థి పార్టీల నాయకులు సమావేశాలు పెట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందనేది వాస్తవం. దీనికి ప్రధాన కారణం.. యువతను రెచ్చగొట్టేసేలా.. నాయకులు ప్రసంగాలు దంచికొడుతుండడమే. చెప్పులు చూపించడం.. కాలర్లు మడత పెట్టడం.. దూషణలు, వ్యక్తిగత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం, కుటుంబాలను.. బయటకు లాగడం వంటివి ఇప్పటికే యువతను తప్పుదోవ పట్టించాయని రాజకీయ పార్టీల సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు. "కనుమూరి బాపిరాజునేను ప్రత్యర్థులం. కానీ, అది ఎన్నికల వరకే. తర్వాత.. మేం.. మేం.. మిత్రులం. మా ఇంటికి ఆయన, ఆయన ఇంటికి నేను వెళ్తుంటాం. కార్యకర్తలు కూడా అలానే ఉండాలి. ఎన్నికల వరకే.. రాజకీయం. తర్వాత.. మనం నాయకులం.. మీరు కార్యకర్తలు.. అన్న సంగతి మరిచిపోకూడదు" ఇదీ.. దివంగత నటుడు, రాజకీయ నాయకుడు యూ. కృష్ణంరాజు(చేసిన మేలిమి ప్రసంగం. ఆయన నరసాపురం నుంచి పార్లమెంటుకు పోటీ చేసినప్పుడు.. కనుమూరి బాపిరాజు.. కాంగ్రెస్‌పక్షంలో ప్రత్యర్థిగా పోటీ చేశారు.కానీ, రాజకీయాలను రాజకీయాలకే పరిమితం చేశారు. ఇదే విషయాన్ని ఓ సందర్భంలో కృష్ణంరాజు బహిరంగ వేదికపై చెప్పడం.. అప్పటికే కాదు.. ఇప్పుడు కూడా నాయకులు ఆచరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే.. రాజకీయాలు అంటే.. కొట్టుకోవడం.. తిట్టుకోవడం.. మడత పెట్టుకోవడం అనే సంకేతాలు భావితరాలకు వెళ్లే ప్రమాదం పొంచి ఉందనడంలో ఎలాంటి సందేహాలు లేవు.

# అమ్మకానికి విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 20 విశాఖ ఉక్కు పరిశ్రమ భూముల్ని అమ్మేయడానికి ప్రకటన వెలువడింది. జాతీయ భవన నిర్మాణ కార్పొరేషన్ ఎన్‌బీసీసీ, నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భూముల అమ్మకం జరుగుతోంది. స్టీల్ ప్లాంట్‌కు చెందిన రూ.1540 కోట్ల విలువైన భూముల అభివృద్ధి, అమ్మకం కోసం కేంద్ర ప్రభుత్వంతో తాము అవగాహనా ఒప్పందం చేసుకున్నట్లు ఎన్‌బీసీసీ ఇంతకు ముందే ప్రకటన చేసింది. ఆ ప్రకారం ఇప్పుడు అమ్మకానికి రంగం సిద్దం చేసుకుంది. ఈ మేరకు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది. వెబ్ సైట్ లో పూర్తి వివరాలను పెట్టింది. వైజాగ్ స్టీల్ వెబ్ సైట్ లోనూ అమ్మకపు వివరాలు ఉన్నాయి. స్టీల్ ప్లాంట్‌కు వివిధ ప్రాంతాల్లో వేల ఎకరాల భూములు ఉన్నాయి. నేరుగా ప్లాంట్ ఉన్న ప్రాంతంలోనే 6 వేల ఎకరాలకు పైగా దాతలు ఇచ్చిన భూమి ఉంది. దీంతో పాటు ఉద్యోగుల క్వార్టర్స్, అనుబంధ భవనాల రూపంలో పలు చోట్ల భూములు ఉన్నాయి. వీటిలో నగరంలోని మద్దెలపాలెం, హెచ్‌బీ కాలనీ, పెదగంట్యాడ ప్రాంతాలకు చేరువలో 22.19 ఎకరాల భూమి ఉంది. ఇందులో ప్రస్తుతం ఉద్యోగుల క్వార్టర్స్ ఉన్నాయి. దీని విలువ ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.1540 కోట్ల రూపాయలు ఉండొచ్చని అంచనా. నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భూముల వేలం జరుగుతుంది. విశాఖ నగరంలో ఉన్న స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల క్వార్టర్స్ భూమిని అభివృద్ధి చేసి తర్వాత విక్రయించేలా కేంద్ర ప్రభుత్వం- జాతీయ భవన నిర్మాణ కార్పోరేషన్ (ఎన్‌బీసీసీ) మధ్య గత ఏడాది ఒప్పందం కుదిరింది. కేంద్రం తరఫున స్టీల్ ప్లాంట్ అధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. గతంలో 830 క్వార్టర్లను ఇక్కడ ఉద్యోగుల కోసం నిర్మించారు. అయితే వీటిలో చాలా మటుకు శిధిలం అయ్యాయి. ఇందులో 130 క్వార్టర్లను రిపేర్లు చేయించుకుని ఉద్యోగులు ఉంటున్నారు. వీటిని పూర్తిగా పడగొట్టేసి కమర్షియల్ కాంప్లెక్స్‌తో పాటు నివాసాలు కూడా నిర్మించేందుకు ఎన్‌బీసీసీ ఒప్పందం చేసుకుంది. అభివృద్ధి చేసి విక్రయించేది ఎన్‌బీసీసీ అయితే.. స్థలాలను విక్రయించేది నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్. విశాఖ ఉక్కు కోసం 19,000 ఎకరాల భూములు సేకరించారు. అందు లో 6,000 ఎకరాలు గ్రీన్ బెల్ట్ కింద వదిలేశారు. ఇది పోను మిగతా భూమి లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.

దీనికి తోడు మద్దిలపాలెం, గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాల్లో సిబ్బంది నివాసాల కోసం సేకరించిన భూములు పెద్ద మొత్తంలో ఉన్నాయి. స్టీల్ ప్లాంట్ కు అవసరమైన ముడి సరుకు కొనుగోలు చేసే పరిస్థితి కూడా లేకపోవడంతో నిధుల కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో స్థలాలు అమ్మాలని నిర్ణయం తీసుకున్నారు. స్టీల్ ధరలు తగ్గటంతో గత రెండు మూడేళ్లుగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ నష్టాలు చవిచూస్తోంది. రూ.23,000 కోట్ల అప్పులు, ఇనుప ఖనిజం కోసం సొంత గనులు లేకపోవడం కూడా ఆర్ఐఎన్ఎల్‌ను కుంగదీస్తోంది. ఇనుప ఖనిజాన్ని ఓపెన్ మార్కెట్ నుంచి కొనడంతో టన్నుకు రూ.6,000 వరకు భారం పడుతోంది. భూముల అమ్మకం ద్వారా కొంత వరకూ కవర్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## నాని స్థానంలో మండలి హనుమంతరావు ?

విజయవాడ, ఫిబ్రవరి 20 , గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి వైసీపీ లో ఎదురు లేదు. సీఎం జగన్ వద్ద మంచి పలుకుబడి ఉంది. కానీ ఇప్పటి వరకు ఆయనకు టిక్కెట్ ఖరారుచేయలేదు. అలాగని వేరే అభ్యర్థి పేరు బయటకు రాలేదు. కానీ ఇప్పుడు కొత్తగా వేరే అభ్యర్థి పేరు వినపిస్తోంది. మండలి హనుమంతరావు అనే నేతకు గుడివాడ టిక్కెట్ ఇవ్వబోతన్నారన్న ప్రచారం జరుగుతోంది. గుడివాడ వైసీపీ అభ్యర్థిగా ఎంపిక కాబోతున్న హనుమంతరావుకు శుభాకాంక్షలంటూ ప్రధాన కూడళ్లలో బ్యానర్లు వెలిశాయి. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావుకు సీఎంఓ నుంచి పిలుపు వచ్చిందంటు ఫోన్లలో వైసీపీ నేతల గుసగుసలాడుకుంటున్నారు. హనుమంతరావుకు శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దివంగత వైఎస్ఆర్ కుటుంబానికి వీర విధేయుడుగా హనుమంతరావుకు గుర్తింపు ఉంది. పట్టణంలో ఏర్పాటైన బ్యానర్లు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. గుడివాడ వైసీపీలో గందరగోళం నెలకొనడంతో అధికార పార్టీ అప్రమత్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు సంచలనంగా మారడంతో మండలి హనుమంతరావు పేరుతో ఉన్న ఫ్లెక్సీలను పోలీసులు తొలగించారు. గుడివాడ ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు వెలిసిన గంటలోపే వాటిని తొలగించారు. కొడాలి నాని ఆదేశాలతోనే ఫ్లెక్సీలు తొలగించారని మండల హనుమంతరావు వర్గీయులు ఆరోపిస్తున్నారువ్యతిరేకత ఉన్న అభ్యర్థుల్ని పూర్తి స్థాయిలో మారుస్తానని తనకు ఎంత దగ్గర అయినప్పటికీ .. పార్టీని ఓడగొట్టుకోలేనని గడప గడపకూ కార్యక్రమం సమీక్షల సందర్భంగా సీఎం జగన్ చాలా సార్లు చెప్పారు. కొడాలి నాని.. గడప గడపకూ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోలేదని పార్టీ మీటింగ్‌లో చాలా సార్లు ? ప్యాక్ ప్రతి?ధులు చెప్పినట్లుగా ప్రచారం జరిగింది. అయితే కొడాలి నాని మాత్రం.. తనదైన శైలిలో రాజకీయాలు చేసుకుంటున్నారు. ఆయనకు ధీటైన నేత గుడివాడ వైసీపీలో లేరు. కొడాలి నాని వైసీపీలో చేరిన తర్వాత అందరూ సైలెంట్ అయిపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రత్యర్థులపై తిట్ల దండకంతో విరుచుకుపడటంతో గుడివాడ కొడాలి నాని ముందున్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, నారా లోకేష్‌లపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసే నాని ఈ సారి ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే సందేహం వైసీపీ వర్గాల్లో కూడా ఉంది.సర్వేలు, నివేదికలు ఆధారంగా గుడివాడలో కూడా అభ్యర్థి మార్పు ఉంటుందని పార్టీ వర్గాల్లో కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో గుడివాడలో కొత్త అభ్యర్థి పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. గుడివాడ వైసీపీ అభ్యర్థిగా ఎంపిక కాబోతున్న హనుమంతరావుకు శుభాకాంక్షలంటూ ప్రధాన కూడళ్లలో బ్యానర్లు వెలిశాయి.వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావుసీఎం నుండి పిలుపు వచ్చిందని ఫోన్లలో వైసీపీ నేతలు మధ్య ప్రచారం జరుగుతోంది. హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. వైఎస్సార్ కుటుంబానికి విధేయుడిగా హనుమంతరావుకు గుర్తింపు లభించిందని ఆయన వర్గం చెబుతోంది.మరోవైపు గుడివాడలో ఏర్పాటైన ఫ్లెక్సీలు కలకలం రేపుతున్నాయి. కొడాలి నాని స్థానంలో హనుమంతరావుకు టికెట్ ఇస్తున్నారంటూ ప్రచారం జరుగుతున్నా నాని వర్గం స్పందించలేదు.దీంతో గుడివాడ వైసీపీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వచ్చే ఎన్నికల్లో గుడివాడ వైసీపీ టికెట్ కొడాలి నానికి కాకుండా మండవ హనుమంతరావుకు ఇస్తున్నారనే ప్రచారం అక్కడ జరుగుతోంది.ఇప్పుడు సీఎం జగన్ నిజంగా అభ్యర్థిని మార్చే పరిస్థితి లేదని వైసీపీ వర్గాలనుకుంటున్నాయి. అయితే గుడివాడలో సర్వే రిపోర్టులు చూసి .. కాపు సామాజికవర్గ అభ్యర్థికి టిక్కెట్ ఇస్తే బాగుంటుందన్న ఆలోచన జగన్ చేయవచ్చని చెబుతున్నారు. మరో కీలక నియోజకవర్గానికి కొడాలి నానిని పంపవచ్చని అంచనా వేస్తున్నారు. మొత్తంగా మండలి హనుంతరావు గుడివాడ వైసీపీలో కలకలం రేపుతున్నారు.

# ప్రకాశంలో వైసీపీకి కోల్పోతున్న పట్టు



ఒంగోలు, ఫిబ్రవరి 20 ఉమ్మడి ప్రకాశం జిల్లాపై అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోతోందా? సంస్కరణల పేరిట చేపట్టిన మార్పులు ఆ పార్టీకి ఇబ్బందిగా మారుతున్నాయా? నాయకుల మధ్య సఖ్యత, ఐక్యత కూడా లోపిస్తోందా? అంటే ఔననే అంటున్నారు పరిశీలకులు. మరో రెండు మాసాల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ప్రకాశం జిల్లా వైసీపీలో జరుగుతున్న మార్పులు.. నేతల మధ్య విభేదాలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. పదేపదే ప్రాంతీయ సమన్వయకర్తలు మారుతున్నా సమన్వయం చేయలేకపోతున్నారు. ప్రకాశం జిల్లాలోని కీలకమైన గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, దర్శి, సంతనూతలపాడు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని వైఎస్సార్ సీపీ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు అధికమయ్యాయి. ఈ జిల్లాలో తొలుత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆ తర్వాత ప్రస్తుత టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు, అనంతరం రాజ్యసభ సభ్యుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుంబాకం విజయసాయిరెడ్డి ప్రాంతీయ సమన్వయకర్తలుగా పనిచేశారు. అయినా పార్టీని ఏకతాటిపై నడపడంలో విఫలమయ్యారు. ఇక, ఎన్నికలకు ముందు మరో సంచలన మార్పు చోటు చేసుకుంది. చంద్రగిరి ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ని ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించారు. దీంతో సమస్యలు తీరకపోగా.. మరింతగా పెరిగాయనే వాదన వినిపిస్తోంది. ఒకప్పుడు చిన్న కార్యక్రమమైనా.. వైఎస్సార్ సీపీలో పెద్ద ఎత్తున ఉత్సాహం ఉండేది. నాయకులు ఎక్కడెక్కడ నుంచో వచ్చి పాల్గొనేవారు. కానీ, తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. సింగరాయకొండలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయకర్త హోదాలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొన్నారు. అయినా శ్రేణుల నుంచి పెద్దగా స్పందన కనిపించలేదు. భారీగా కార్యకర్తలు హాజరవుతారని ఏర్పాట్లు చేసినా.. ఎక్కడా ఆ మేరకు రాలేదు. ఇక, ఎస్సీ నియోజకవర్గమైన కొండపిలో మొదటి నుంచి వరికూటి అశోక్‌బాబు వర్గం మాదాసి వెంకయ్య వర్గాలకు మధ్య వివాదం ఉంది. దీంతో వీరిద్దరూ కూడా ఈ కార్యక్రమానికి ముఖం చాటేశారు. యర్రగొండపాలెం కొత్త సమన్వయకర్తగా నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్ వర్గానికి కూడా ఆహ్వానం లేదని సమాచారం. దీంతో వారు కూడా దూరంగానే ఉన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి హాజరైనా శిలాఫలకంపై పేరు లేకపోవడంతో కినుక వహించి వేదిక పైకి వెళ్లలేదు.ఇటీవల ఎమ్మెల్యే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొండపి నియోజకవర్గానికి సమన్వయకర్తగా ప్రస్తుత మంత్రి ఆదిమూలపు సురేష్‌ను నియమించారు. అయితే.. ఆయన ఇక్కడకు వచ్చి రెండు నెలలు దాటిపోయింది. అప్పటి నుంచి ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అయినప్పటికీ వర్గ విభేదాలు చక్కదిద్దడంలో విఫలమవుతున్నారు. రాష్ట్ర సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్‌రావు మాత్రమే ఆయన వెన్నంటి నడుస్తున్నారు. మిగిలిన వర్గాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సహకరించడం లేదు. వైఎస్సార్ సీపీ అధిష్టానం వైఖరిపై ఇటీవల కాలంలో విముఖత వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి లోలోన రగిలిపోతున్నారు. ఒంగోలు ఎంపీ స్థానాన్ని మాగుంట శ్రీనివాసులురెడ్డికే కేటాయించాలంటూ ఆయన పట్టిన పట్టును పార్టీ అధిష్ఠానం పట్టించుకోలేదు. అంతేకాదు.. ఆ వెంటనే ఈ స్థానానికి తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రంగంలోకి దించింది. ఎంపీ మాగుంట కోసం పట్టుబట్టిన బాలినేని.. ఒంగోలు ఇళ్లపట్టాలకు నిధుల కేటాయింపు, సీఎంతో సంప్రదింపుల అనంతరం మెత్తబడ్డారు. నూతన సమన్వయకర్త చెవిరెడ్డితో సర్దుకుపోయారు. ఈ పరిణామాల తర్వాత ఇటు మాగుంట, అటు బాలినేని ఇద్దరూ ఏ వేదిక పైనా ఇంతవరకు తారసపడలేదు. మరోవైపు.. నూతన సమన్వయ కర్తగా బాధ్యతలు చేపట్టి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందరినీ కలుపుకొని పోవాలని భావిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం ఆయనకు కలిసి రావడం లేదేని అంటున్నారు.

# భీమవరం నుంచి జనసేనాని

ఏలూరు, ఫిబ్రవరి 20 మరో రెండు నెలల్లో ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే టీడీపీ-జనసేన కూటమి గెలుపు ధ్యేయంగా పక్కా ప్రణాళికలతో దూసుకుపోతున్నాయ్. ఇప్పటికే సీట్ల పంపకాల విషయంలో చంద్రబాబు, పవన్ మధ్య రెండు దఫాలుగా చర్చలు జరిగాయి. దాదాపుగా ఈ నెలాఖరున ఇరు పార్టీలు నియోజకవర్గాల వారీగా తమ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి ఎమ్మెల్యేగా భీమవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. పార్టీ చీఫ్‌కు సొంత ఇంటిని వెతికే పనిలో పడ్డారట జనసేన నేతలు. స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ విషయంలో నాన్ లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నట్టు సమాచారం. ప్రజల్లో ఆ భావన ఉండకుండా చేసేందుకు సొంత ఇంటిని ఏర్పర్చుకునేందుకు పవన్ కళ్యాణ్ చూస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. మంగళవారం నుంచి రెండు రోజుల పాటు పవన్ కళ్యాణ్ భీమవరంలోనే బస చేయనున్నారు. పొత్తులు, సీట్ల కేటాయింపుల నేపథ్యంలో నేతలకు దిశానిర్దేశం చేస్తారు పవన్ కళ్యాణ్.గత 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. గాజువాక, భీమవరం నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్ పోటీ చేయగా.. ఈ రెండు స్థానాల్లోనూ ఆయన ఓటమిపాలయ్యారు. అయితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి పోటీ చేస్తోన్న నేపథ్యంలో కేవలం ఒక నియోజకవర్గం నుంచే పవన్ పోటీ చేయనున్నారట. అది కూడా భీమవరం నుంచేనని జనసేన కేడర్ చెబుతోంది. అందుకే పవన్ కళ్యాణ్ స్థానికంగా సొంతింటిని ఏర్పర్చుకోవడంపై దృష్టి సారించారట



## ఆళ్లగడ్డ అమ్మవారి శాలలో హుబి లక షార్ట్ ఫిలిం ప్రారంభం



అమ్మవారి శాలలో షార్ట్ ఫిలిం చిత్రీకరణకు క్లబ్ కొట్టి ప్రారంభిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 20 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాల ఆవరణంలో బ్రహ్మయ్య ప్రొడక్షన్ లో హుబి లక అనే షార్ట్ ఫిలిం ట్యాగ్ తుమారే లిఏ మేర ప్యార్ షార్ట్ ఫిలిం చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నటులు డాక్టర్ ఏ వి రామసుబ్రహ్మణ్యం మంగళవారం ముహూర్తం షాట్ ను క్లాప్ కొట్టి ప్రారంభించారు. బాలపాటి బ్రహ్మయ్య నిర్మాతగా, టీ ఇమ్రాన్ భాష కథ మాటలు స్క్రీన్ ప్లే దర్శకత్వం వహిస్తున్నారు. గఫార్ బాబా ఫోటోగ్రఫీలో డాక్టర్ సుబ్రహ్మణ్యం నటిస్తున్నారు. నజీర్ సాదిక్ ప్రశాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆళ్లగడ్డ పట్టణం లోని అమ్మవారి శాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధినా పూజా కార్యక్రమాలు తొలిషాట్ షూటింగ్ ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సుబ్రహ్మణ్యం అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష విచ్చేసి పూజా కార్యక్రమం నిర్వహించి అమ్మవారి సన్నిధిలో ముహూర్తం తొలిచాటును ప్రారంభించారు.

### పట్టణ టిడిపి బూత్ ఇంచార్జులతో సమావేశం...



విభారేన్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 20 డోన్ నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు డోన్ పట్టణ టిడిపి క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులతో "ఓటర్ లిస్టు వెరిఫికేషన్"అంశంపైడోన్‌పట్టణ టిడిపి కార్యాలయంనందుడోన్‌పట్టణ టిడిపిఅధ్యక్షులుచాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతననిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు పాల్గొన్నారు.

### విధి నిర్వహణలో జిల్లాలోనే ఆదర్శం....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 20 డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఏఈ నాగరాజు ప్రధాన కార్యదర్శి వంశీ ఆధ్వర్యంలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని అదేవిధంగా జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ పోలీస్ అధికారిగా డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని డిఎస్పీనీ ఘనంగా సన్మానించి సరస్వతీదేవి మెమొంటోను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏ ఈ నాగరాజు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రజలకు పౌరులకు పరిరక్షణ కల్పిస్తూ పార్టీలకు అతీతంగా ప్రజారక్షణ కల్పిస్తున్న డీఎస్పీ అభినందనీయుడని ముఠా కక్షలు అసాంఘిక కార్యక్రమాలను నిరోధించడంలో జిల్లాకే ఆదర్శంగా విధులు నిర్వహిస్తున్నారని ఈయన సేవలను గుర్తించి డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సరస్వతి దేవి మెమొంటోను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, సహాయ కార్యదర్శి డి సిద్ధ, శ్రీరాములు, చిన్న మద్దయ్య, వనం లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 29 వరకు బిజెపి ప్రజాపోరు యాత్ర

## అభిరుచి మదు బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్



-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 20- . బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గం లో బుధవారం నుంచి అనగా 21-నుంచి 29 వరకు ప్రజా పోరు యాత్ర సాగుతుందని రూటు మ్యాప్ ద్వారా గుర్తించిన 50 సెంటర్ల యందు ప్రజా పోరు యాత్ర కొనసాగుతుందని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. మంగళవారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ . కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ యాత్ర ఉద్దేశం అని నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు అన్నారు . కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేర్లను ప్రజలకు తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కు జీతాలు ఇస్తుందని ఆయన విమర్శించారు. రాజధాని లేని రాష్ట్రంగా చరిత్రలో నిలిచిపోయిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన నడుస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ పాలన అవసరమైనదని అన్నారు. ప్రజలను చైతన్య పరిచేందుకే ప్రజా పోరు యాత్ర అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎవేవి పదకాలు అవసరమైనవి గుర్తించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చేరవేస్తమని బిజెపి నాయకురాలు స్వాతి అన్నారు. ఈ యాత్రను విజయవంతం చేయాలని పలువురు బిజెపి నాయకులు కోరారు.

# సీయం సహాయనిధి పేదలకు వరం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 20-నంద్యాల పట్టణం 33వ వార్డుకు చెందిన మూగ చెవిటి తో బాధపడుతున్న చిన్నారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 4 లక్షల 50 వేల రూపాయల విలువగల వినికిడి యంత్రాన్ని మంగళవారం నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చిన్నారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పుట్టు మూగ చెవిటితో బాధపడుతున్న చిన్నారికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా కాంక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ నిర్వహించి చిన్నారికి వినికిడి యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొన్ని కారణాలవల్ల చిన్నారికి ఏర్పాటుచేసిన వినికిడి యంత్రం పనిచేయకపోవడంతో చిన్నారి తల్లి స్థానిక కౌన్సిలర్ ఎద్దు మనోరంజని దృష్టికి తీసుకురాగా ఆ చిన్నారికి అవసరమైన వినికిడి యంత్రాన్ని అందజేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వెనువెంటనే బాధిత చిన్నారికి 4 లక్షల 50వేల రూపాయాల విలువ గలిగిన వినికిడి యంత్రాన్ని అందించేందుకు చర్యలు చేపట్టి స్వల్ప వ్యవధిలోనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వినికిడి యంత్రాన్ని చిన్నారికి అందజేయడం జరిగిందన్నారు. చిన్నారి తల్లి మాట్లాడుతూ... తనకు ఇద్దరు సంతానం కలుగగా ఆ ఇద్దరు పుట్టుకతోనే మూగ చెవిటి వారని, ఇటువంటి స్థితిలో తాను బాధపడుతున్న సందర్భంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా చిన్నారులకు విలువైన ఖర్చుతో కూడిన ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులు వినికిడి లోపం నుండి బయటపడి వారు చక్కగా చదువుకుంటున్నారని అన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి:ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 20-నంద్యాల జిల్లాగా మారిన తర్వాత పట్టణ అభివృద్ధి శరవేగంగా జరుగుతున్ననేపథ్యంలో పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రధాన కూడళ్లలో 38 లక్షలతో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి స్థానిక పద్మావతి నగర్ కూడలి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల జిల్లాగా రూపుదిద్దుకున్న పరిస్థితుల్లో నగరం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నేడు పట్టణంలో 38లక్షల రూపాయల తో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నియంత్రించేందుకు సిగ్నల్స్ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి,నాగరాజు,అడ్వాకేట్ ప్రతాప్ రెడ్డి,బాబురావు, ట్రాఫిక్ సీఐ షేక్ ఇస్మాయిల్, సీఐలు, ఎస్ఐలు, మున్సిపల్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం కమనీయం శ్రీవారి కళ్యాణం



కర్నూలు ఫిబ్రవరి 20 (విభారె న్యూస్ ప్రతినిధి) : స్థానిక సంకల్ బాగ్ హరిహర క్షేత్రం లో జరుగుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో 10 రోజు శ్రీవారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.ప్రముఖ టీటీడీ వేద పండితులు కమలసాయి నాథ శర్మ, తదితరులవేద మంత్రాలు మధ్యలో మంచి ఆధ్యాత్మిక వాతావరణం లో వేలాది భక్తుల సమక్షంలో భక్తులను అలరించినది.ఆధ్యాత్మిక ప్రవచన కర్త కల్లె వేణుగోపాల్ శర్మ వ్యాఖ్యానం సాక్షాత్తు వైకుంఠ దర్శనం అయినట్లు జరిగింది. టీటీడీ ధర్మ ప్రచార పరిషద్ వారి సంగీత విభావరి శ్రావ్యమైన సంగీతం ఆకట్టు కొన్నది, సాయంత్రం దివ్య మంగళ రథోత్సవం లో శ్రీవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజక వర్గం శాసనసభ సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు



స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు కోలాటాలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమం కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ, కార్యదర్శి హెచ్ కె రాజశేఖర్ రావు, గౌరవ సలహాదారులు హెచ్ కె మనోహర రావు, గౌరవ పెద్దలు కురాడి కల్కుర చంద్రశేఖర్ ఎణ ప్రభాకర్, ఉమేష్, బాల సత్యనారాయణ , కెవి సుబ్బారావు, ఇస్కాల సురేష్ , దుర్గాప్రసాద్ , శ్రీనాథ్ , సుదర్శన్ ,రామ మనోహర్, సోమనాథ్ మూర్తి, మామిళ్ళపల్లి రాజేష్, కల్కూర్ మురళి, ఎల భాస్కర్ రావు, వాయు సేన సేవాదళ్ మరియు మహిళా సేవాదళ్ సభ్య తదితరులు పాల్గొన్నారు

## వాలంటీర్లకు ప్రోత్సాహక బహుమతులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 20- నంద్యాల పట్టణం లోఉత్తమసేవలందించినవాలంటీర్లకు ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతులు అందజేస్తుంది. ఇందకు వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా స్థానిక మున్సిపల్ టౌన్ హాల్ నందు బుధవారం వలంటీర్లకు పురస్కారాలు అందజేసి సన్మానించనున్నామని ముఖ్య అతిథులుగా ఎంపీ. ఎమ్మెల్యే. ఛైర్ పర్సన్. పాల్గొంటారని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు . ఆయన మాట్లాడుతూ పట్టణం లో 43- సచివాలయాల పరిధిలో 1084 మంది వాలంటీర్లు ఉన్నారు. వారిలో సేవా మిత్రకు 972 మంది, సేవారత్నకు 11 మంది. వజ్రకు ఇద్దరు ఎంపికయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమమునకు ప్రజాప్రతినిధులు. రాష్ట్ర డైరెక్టర్లు. అధికారులు. కౌన్సిలర్లు. పాల్గొనాలని కమిషనర్ కోరారు.

## దేవస్థానం భూములు గుత్తవేలం...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 20 మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానం హక్కుభుక్తమైన భూములు ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలంలోనివి మూడు సంవత్సరముల కాలానికి అనగా 2024-2025 నుండి 2026-20027 వరకు బహిరంగ వేలములు మంగళవారం తేది: 20-02-2024 న దేవస్థాన అధికారులు ఉపకమీషనరు ఉ కార్యనిర్వహణాధికారి ఓ.రామాంజనేయులు, మరియు చైర్మన్ ః.సీతారామచంద్రుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ వేలములో గత సంవత్సరము వచ్చిన ఆదాయము కన్నా రూ. 1,88,000/- అధికముగా వచ్చినదని వారు తెలిపారు .ఇదే సర్వే నెంబర్లకు గతసంవత్సరం ఆదాయము రూ. 2,25,000/- గా వచ్చియున్నదని వారు తెలిపారు.

## పారిశుధ్య నిర్వహణపై తనిఖీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 20- పారిశుధ్య నిర్వహణపై తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి . మంగళవారం సలీంనగర్. గోపాల్ నగర్. ఎన్ జీ ఓ కాలనీ యందు నూతనంగా నిర్మించిన కాల్వలను తనిఖీలు చేశారు. అక్కడ జరుగుతున్న శానిటేషన్ పనులను డ్రైనేజీ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాలువల్లో వ్యర్థాలు చెత్త చెదారం వేయడం వల్ల మురికి కాలువలు నిండి పోతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు చెత్త చెదారం కాల్వల్లో వేయడం మానుకోవాలని సూచించారు. కమిషనర్ వెంట . అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. ఏఈ హిమబిందు . సచివాలయ సిబ్బంది. మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ దాడి పై అఖిలపక్ష నాయకులు నిరసనగా ఎమ్మార్వో కు వినతి పత్రం

నంబులపూలకుంట ఫిబ్రవరి 20 నిజాలు నిర్భయంగా రాసే ప్రజా సమస్యలను వెలికి తీసే కలము పై కద్దర దాడి చేయడం హేమమైన చర్య సర్వ సభ్య సమాజం సిగ్గుపడే విధంగా వీధిలో ఉన్న ఒక ఫోటో జర్నలిస్ట్ పై దాడి చేయడం అల్లరి ముకలో దాడి చేస్తుంటే ఏ ఒక్కరూ రక్షించలేక పోయారు సాక్షాత్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభలో అందరూ ఉండంగా ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం మిత్రపక్షాలు ఆవేదన వ్యక్తం చేశారు నంబుల పూలకుంట మండల పరిధిలోని నాలుగు రోడ్ల కోడలు మానవహారంగా ఏర్పడి ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడి చేసి దుర్మార్గపు చర్య అని తెలుగుదేశం జనసేన మరియు బిజెపి మిత్రపక్ష పార్టీలన్నీ ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో నాగేంద్ర కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రమోహన్

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190